
## వసుంధర



# ఫినిషింగ్ టచ్



చండీక కథ చాలామందికి తెలిసే ఉంటుంది ఆమె ఉద్దాలకుడి భార్య భర్త చెప్పిందానికి వ్యతిరేకంగా చెయ్యడమే ఆమె ఆశయం ఆ బుద్ధి తెలిసి తనతండ్రి ఆబ్దికం వస్తే పెట్టవద్దన్నాడు ఉద్దాలకుడు పెట్టితీరాలన్నది ఆమె ఆబ్దికం పెట్టినా సంప్రదాయం ప్రకారం చేయవద్దన్నాడు ఉద్దాలకుడు చండిక సంప్రదాయం ప్రకారం ఘనంగా అన్ని ఏర్పాట్లు చేసింది ఉద్దాలకుడు తెలివిగా పథకంవేసి భార్య తన మనసులోని కోరిక నెరవేర్చేలా చేసుకున్నాడు ఎన్ని అతడు ఆనందం పట్టలేక కాకులకు వేయడానికి పిండాలు సిద్ధం చేయమన్నాడు చండిక వెంటనే పిండాలు కుక్కలకు పెట్టింది మొత్తం కార్యక్రమమంతా దాంతో దెబ్బతినేసింది దీన్నే ఫినిషింగ్ టచ్ లేకపోవడమంటారు

ఎంతగొప్ప పథకానికైనా ఫినిషింగ్ టచ్ సరిగా లేకపోతే పడ్డ శ్రమంతా వృథా అవుతుంది యుద్ధంలో కానీండి,

చిత్రరచనలో కానీండి, కవిత అల్లి
గంలో కానీండి- ఫినిషింగ్‌టచ్ ఆయా విద్యలకు రాణింపు తీసుకుని వస్తుంది

మనకు తెలియదు నిత్యజీవితం కూడా ఒక యుద్ధంలాంటిదే యుద్ధం అనుకోవడం ఇష్టం లేనివారు చదరంగం ఆటవంటిదని అనుకోవచ్చును మనిషిని సాంఘిక జంతువుగా వేదాంతులు వర్ణించారు ప్రతి మనిషి జీవితమూ కోటి మనుషులతో ముడిపడి ఉన్నది మనిషి సమాజ న్యాయానికి కట్టుబడటంలోని రహస్యం అదే జీవితంలో వేయబోయే ప్రతి అడుగూ ఒక పథకం ప్రకారం వేస్తూ, ప్రతి ముఖ్య విశేషానికీ వ్యూహరచన చేసుకుంటూ పోతే మనిషి అనుకున్నది సాధించడానికి ఇబ్బంది ఉండదని నా అభిప్రాయం అయితే నాలోనూ ఒకలోపముంది నాకు ఫినిషింగ్ టచ్ లేదు

నేను బొమ్మ వేస్తాను దానికి వేరే ఎవరైనా ఫినిషింగ్‌టచ్ ఇవ్వాలి కథ రాస్తాను- వేరెవరైనా దిద్దిపెట్టాలి కష్టపడి పాఠాలు చదువు తాను కానీ పరీక్షలు వస్తే గైడ్సు అయినా, ఇతరులు ప్రిపేరు చేసుకున్న నోట్సు అయినా కావాలి ఏదైనా వ్యవహారం పెడితే చివరిదాకా బాగా సాగనిచ్చి చివర్లో ఉద్దాలకుడిలా ఓపిన్న బొంపాయి చేసి మొత్తమంతా పాడుచేస్తాను

ఇలాంటి లోపమొకటి ఉన్నదనినాకు మామామయ్య చెప్పేదాకా తెలియదు మామయ్య పేరు ప్రసాద్. అమ్మకు స్వయానా తమ్ముడు మామయ్య చాలా తెలివైనవాడు ప్రతిమనిషినీ తీక్ష్ణంగా పరిశీలించి మనస్తత్వాలు అంచనా వేయడం అతడి హాబీ చిన్నప్పట్నించీ మామయ్య నాకు తెలుసు నేను కాలేజీలోకి వచ్చేననేఅతడు నాలోని లోపాన్ని నాకు చెప్పాడు అతడు నాకంటే నాలుగు సంవత్సరాలు మాత్రమే పెద్దవాడు గావడం వలన ఇద్దరం ఎంతో చనువుగా ఉంటాం

ప్రసాద్‌లోని ముఖ్యవిశేషం ఫినిషింగ్‌టచ్! ఏపని అయినా అతడు పూర్తి చేయడంలోనే అందం ఉన్నది దురదృష్టవశాత్తు ఆకడిని లలితకళ లేవీ వరించలేదు మాట్లాడడం ఒకవేళ అను కుంటే నాకు తెలిసినవారితో ఆకళలో మామయ్యను మించిన వారెవ్వరూ లేరు

నాకు ప్రేమించి పెళ్ళిచేసుకోవాలని మనసు- మాయింట్లో అందరికీ పాతకాలపు భావాలు సంప్రదాయం పాటించినా అందులో మూర్ఖత్వం లేదు

---

"నీ మేజోళ్ళేమిట్రా ఇలా తమాషాగా ఉన్నాయ్- ఒకటేమో ఎరుపురంగు, మరొకటేమో నారంగు-"


"నేనూ గమనించానే ఇదేం తమాషా ఏమిటో చూశావా అచ్చం ఇదే రంగులున్న మరో మేజోళ్ళజత ఇంటిదగ్గరుంది "

అం కోసమని నేనో అమ్మాయిని ఎ౯ ్నకున్నాను ఉ త్తినే ఆ అమ్మాయిని ఎన్నుకున్నాను తప్పితే పెద్దగా కారణ మేమీ లేదు నాలుగ్‌రోజు మా మధ్య సేహ్నం నడిచింది ప్రేమ ప్రసక్తి తీసుకుని రాగానే ఆ అమ్మాయి- "సోదరభావంతో స్త్రీ పురుషులు స్నేహంగా ఉండడం సాధ్యపడుతుం దనుకున్నాను- నీ ఆదర్శాలు విని ఈ రోజుతో మన పరిచయానికి స్వస్తి" అన్నది

ఆమె అలా ఎందుకన్నదో నాకు తెలియదు, నేను లేనివాణ్ణికాదు చదువు కోనివాణ్ణికాను మంచి పెర్సనాలిటీ, రచయిత్రుల నవలా నాయక లక్షణాలు చాలా వున్నాయి నాకు

ఫినిషింగ్‌టచ్ లేకపోవడమె అందుకు కారణమా అనిపించినా- మనసు ఒప్పలేదు. నిజానికి నేనూ ఆ అమ్మాయిని ప్రేమించినట్లు లేదు అందుకే నా మాటలు పేలవంగా ఉండి ఉంటాయి

ప్రేమంటే అలాకాదు నిజంగానే ఓ అమ్మాయిని చూడగానే మనసు చలించి ఆమెతో వెళ్ళిపోవాలి తర్వాత నేను నామనసును వెతుక్కుంటూ ఆమెను అనుసరించాలి మనసును వెనక్కి తెచ్చుకోవడం కోసం నేను కృషి చేయాలి ఆకృషితో నామనసుతోపాటు ఆమె మనసూ బయటకు వస్తుంది ఆ రెండు మనసులూ ఒకటిగా మా యిరువురికీ మధ్యలో నిలుస్తాయి



ఈ విధంగా లత నా మనసును ఆకర్షించింది.

అప్పటికి నేను ఎమ్మెస్సీ పాసై ఓ బ్యాంకులో ఆఫీసరుగా ఉంటున్నాను. లత కాలేజీలో బీయస్సీ చదువుతున్నది. జువాలజీ ఆమె సబ్జెక్టు.

నా కైనేను ప్రయత్నించి ఆమెను సాధించాలనుకున్నాను. అందులో తప్పేమున్నది? నేనామెను మోసం చెయ్యబోవడం లేదు. పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను.

లత చాలా అందంగా ఉంటుంది. చూడగానే ఆకర్షిస్తుంది.

తొలిసారి చూసినపుడే నేనామెను సమీపించి పలకరించి మాట్లాడి ఆమె అందాన్ని అభినందించాను. క్రమంగా మా స్నేహం బలపడింది. అయితే నేను ప్రేమగురించి ఆమెకు చెప్పలేదు. గత అనుభవం గుర్తున్నది.

లత నన్ను ప్రేమిస్తున్నదనే అనుకోవాలి. నన్ను చూడగానే ఆమె ముఖంలో ఆనందం కన్పించేది. ఆమె నన్నెల్లప్పుడూ పొగుడుతూ ఉండేది. సిగరెట్లు కాఫీ వగైరా అలవాట్లు లేని పురుషులంటే తనకెంతో అభిమానమని ఆమె చెప్పేది. ఆమెకూ అటువంటి అలవాట్లు లేవు.


నేను నా గురించి చెప్పకున్నాను. ప్రత్యక్షంగా చెప్పకపోయినా ఆమెను ప్రేమిస్తున్నట్టు పరోక్షంగా సూచించాను. ఆమె నాకుమాత్రం పరోక్షంగా ప్రేమ గురించి సూచించలేదు.

లత నాకు బాగా అర్థమయింది. ప్రతి విషయాన్నీ ఆమె చాలా లోతుగా ఆలోచిస్తుంది. మంచి దురాలోచన ఉన్న మనిషి. పూర్వాపరాలు తెలుసుకోకుండా ఏపనీ చేయదు. ఆమె నా విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినదంటే దానికి తిరుగుండదు. అందుకే ఆమె నిర్ణయం తెలుసుకునేందుకు భయపడుతున్నాను.


అయితే నా భయం సరైనది కాదు. ఒకరోజు ఆమె నా గదికి వచ్చింది. లత నా గదికి వచ్చిందంటే అది పెద్ద విశేషమే.

వయసులో ఉన్న ఆడపిల్ల ఒంటరిగా గదికివస్తే స్నేహంవిషయం మరిచిపోయి అసభ్యంగా ప్రవర్తించే పురుషులే ఎక్కువని ఆమె నాతో ఓసారి చెప్పింది. అందుకే నేనామెను నా గదికిఆహ్వానించుదామనుకునీ ఆపని చేయలేక పోయాను. ఇప్పుడు లతే స్వయంగా నా గదికి వచ్చింది. నన్ను పరీక్షించడానికా?

## చలి చలిగా ఉందిరా



పికాసోకి బాగా పేరురానిరోజుల్నాటి సంగతిది. చలికాలంలో ఆయన తను వేసిన బొమ్మలతోనే చలిమంట వేసుకునేవాడు!




అందుకే అయివుండాలి

నేను గదిని నీట్‌గా సర్దుకున్నాను లత నా అభిరుచిని మెచ్చుకున్నది నాలో నేను పొంగి పోయాను

కాలక్షేపంకోసం ఏవో కబుర్లు కావాలి గదా లత అడిగిన ఒకటి రెండు చిన్న ప్రశ్నలు ఆసరగా తీసుకుని నేను నా కుటుంబం గురించి చెప్తున్నాను మా కుటుంబానికి మంచి చరిత్ర ఉన్నది

లత అంతా కుతూహలంగానే విన్నది

నేను చెప్పడం అయినాక ఆమె "మీ తాతాగారి విశేషాలు వింటూంటే నాకాయన్ను చూడాలని అనిపిస్తున్నది." అన్నది

"ఆయనిప్పుడు లేరు కాని ఫొటో ఉన్నది" అన్నాను

నాకు ఫొటోల సేకరణ హాబీ అందుకని మా ఫామిలీ ఆల్బం ఒకటి ఎప్పుడూ నా వద్ద ఉంటుంది

లత ఆల్బం చూసింది అందులో తాతగారే కాదు ఆయన అన్నదమ్ములు కూడా ఉన్నారు నాన్నగారే కాదు- బాబాయిలు కూడా ఉన్నారు- అమ్మ ఉన్నది అమ్మమ్మ, తాతగారు కూడా ఉన్నారు

సాధారణంగా ఫోటో ఆల్బం చూడ్డం చాలా మందికి విసుగ్గా ఉంటుంది లత ముఖంలో అలాంటి విసుగేమి నాకు కనబడలేదు బహుశా నామీద ప్రేమ ఆ విసుగుదలను కప్పేసి ఉండాలి, ఆమె చాలా ఉత్సాహంగా ఆ ఆల్బంను చూసినట్లు అభినయించింది

అంతా అయ్యేక ఆమె- "మిమ్మల్ని పెళ్ళి చేసుకోబోయే అమ్మాయి చాలా అదృష్టవంతురాలు" అన్నది.

నా ప్రేమగురించి ఆమెకు చెప్పడానికి అది చక్కని అవకాశం అయితే పెసెషింగ్‌ టప్ గురించి నాకు భయంగా

ఉన్నది ఆమెను వెళ్ళి పోనిచ్చాను తప్పితే ఇంకేమీ చెయ్యలేదు

ఇప్పుడు లతను నేను నిజంగా ప్రేమిస్తున్నాను తెలివితక్కువతనంతో ఆమెను వదులుకోలేను నేను మామయ్యను ఆశ్రయించదల్చాను.

ఒక్క ఉత్తరానికి మామయ్య ఊడిపడ్డాడు విషయం విన్నాడు నాకు అభయం ఇచ్చాడు తన్ను పిలిచినందుకు నన్నభినందించాడు లతతో మాట్లాడి వచ్చాడు

"ఆ అమ్మాయికి నేను అప్పచెప్పేశాను రేపు నీతో ఆమె స్వయంగా మాట్లాడుతుందట." అన్నాడు మామయ్య

రేపు కోసం చూశాను వచ్చింది

రేపుతో పాటు లత వచ్చింది

"అయామ్ సారీ మధూ" అన్నదామె

నేను నవ్వి "మీరు నాకు సారీ చెప్పకూడదు." అన్నాను

"వివాహం పట్ల నాకు కొన్ని అభిప్రాయాలున్నాయి నా సబ్జక్టు జువాలజీ అని కూడా మీకు తెలుసు నా అదృష్టం కొద్దీ నేను అందమైన కుటుంబంలో అందంగా పుట్టాను అందంగా పెరిగాను తరతరాలుగా నా వంశం అలాగే కొనసాగాలన్నది నా కోరిక అందుకే అందంగా ఉన్న మీరు వచ్చారు అయితే తర తరాలుగా వంశం అందంగా, ఆరోగ్యంగా కొనసాగాలంటే మన ఇద్దరికి అందమే చాలదు అందుకే మీ గదికి వచ్చి మీ పూర్వీకు లందర్నీ ఆల్బంలో చూసేశాను వారందరూ కూడా మీకు లాగనే, మిమ్మల్ని మించేలాగునో ఉండడం నా అదృష్టం అనుకున్నాను అప్పుడే మీకు మీగురించిన నా అభిప్రాయం చెప్పాను మీరు స్వయంగా చెప్పక పోయినా మీ మామయ్యగారి ద్వారా నాకందించిన సందేశం విన్నాను, మీతో మాట్లాడలని వచ్చాను." అన్నది లత,

"మాట్లాడండి" అన్నాను

"ప్రసాద్ గారు మీకు ఏవిధంగా మామయ్య?" అన్నదామె

"ఆయన స్వయనా మా అమ్మకు తమ్ముడు" అన్నాను

"స్వయనా అన్నారు కదూ" రెట్టించిందామె,

"అవును" అన్నాను

"సారీ మధూ ఈనాటినుంచీ మన స్నేహానికి స్వస్తి" అని వెళ్ళిపోయింది లత

నేను మ్రాన్పడి పోయాను

అప్పుడు నాకు గుర్తుకు వచ్చింది. ప్రసాద్ మామయ్యను చూడగానే మనిషి కోతినుంచి పుట్టి ఉండ వచ్చునని డార్విన్ గురించి తెలియని వారికి కూడా అనిపిస్తుంది

నా ప్రేమ సందేశాన్ని ప్రసాద్ మామయ్య ద్వారా పంపి నేను ఫినిషింగ్ టచ్ చేతకాని వాడినని మరోసారి ఋజువు చేసుకున్నాను ★

జ్యోతి